తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, జులై 27, 2025 | సంపుటి-1 సంచిక-227 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




- జిల్లాలో వాగులు వంకలవల్లే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ
- చెరువుల కుంటలు నిండి కట్టలు తెగే అవకాశం ఉన్నప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయాలి
- జిల్లా అధికారులతో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ.శరత్

6




# సంగారెడ్డి డీఎంహెచ్‌వో బదిలీ!



నూతనంగా నియామకమైన ఇంచార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ నాగనిర్మల

**అధికారులను కదిలించిన సిరి కథనాలు**

- కోహీర్‌కు బదిలీ అయిన గాయత్రీదేవి
- ఇంచార్జి డీఎంహెచ్‌వోగా డాక్టర్ నాగనిర్మల నియామకం

సంగారెడ్డి జిల్లా వైద్యారోగ్యశాఖ ఇంచార్జి డీఎంహెచ్‌వోగా డాక్టర్ నాగనిర్మలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన ఇంచార్జి డీఎంహెచ్‌వో గాయత్రీదేవిని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వోగా నియమిస్తూ కోహీర్‌కు బదిలీ చేశారు. ఇలావుండగా ఇక్కడ పనిచేసిన ఇంచార్జి డీఎంహెచ్‌వో గాయత్రీదేవిపై అనేక అవినీతి ఆరోపణలు రావడంతో వాటిని సిరి దినపత్రిక వరుస కథనాలను ప్రచురించింది. దీంతో గాయత్రీ దేవిపై విజిలెన్స్, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ చేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందించారు. జిల్లాలో ఇంచార్జి డీఎంహెచ్‌వోగా గాయత్రీదేవి పనిచేస్తున్న సమయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నోటిఫికేషన్ విడుదల కాగా నియామకంలో అవకతవకలకు పాల్పడినట్లు అనేక ఆరోపణలు వెలువడ్డాయి. ఈ విషయంలో సిరి పత్రిక వరుస కథనాలు ప్రచురించడంతో ఆమెపై ప్రత్యేక విచారణ చేపట్టారు. రాజకీయ నాయకుల అండతో జిల్లా కేంద్రంలో ఇంచార్జి డీఎంహెచ్‌వోగా తిష్టవేసిన ఆమెను ఎట్టకేలకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. కేవలం సిరి పత్రికల్లో వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ చేసిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

సంగారెడ్డి ప్రతినిధి, (సిరిన్యూస్)


## వరద వచ్చే ప్రాంతాలను గుర్తించాలి



- 24/7 సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలి
- ఇండ్లలోకి నీరు వస్తే వెంటనే సమాచారం అందించాలి
- సంగారెడ్డి మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

6

## సిగాచి ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలు




- వాజ్యం వేసిన సైంటిస్టు కలపాల బాబూరావు
- యాజమాన్యాన్ని అరెస్టు చేసి మృతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్

2

పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి ఫ్యాక్టరీలో భారీ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని కోరుతూ రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. పేలుడులో మరణించిన 54 మంది కార్మికుల కుటుంబాలకు, గాయపడిన 28 మంది కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి, కంపెనీ యాజమాన్యం వెల్లడించిన విధంగా పూర్తి పరిహారాన్ని వెంటనే చెల్లించాలని కోరారు.

సంగారెడ్డి ప్రతినిధి, (సిరిన్యూస్)




## ప్రభుత్వ విద్యార్థినిలకు ఉచిత సైకిళ్ల పంపిణీ

- ప్రధానమంత్రి సూచన మేరకు దాతల సహకారంతో పంపిణీ
- విద్యార్థినిలకు జీవితంలో మొట్టమొదటి ఆస్తి ఇదే
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

4

# అధికారులు అప్రమత్తంగా ఉండండి



- కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
- పురాతన ఇండ్లలో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ .శరత్

**నర్సాపూర్ జూలై 26 (సిరి న్యూస్) :**మెదక్ జిల్లాలో వర్షాలు వరదలు, రైతులకు ఎరువులు క్రిమిసంహారక మందులు సరఫరా విషయాలపై శనివారం సంబంధిత వివిధ శాఖల అధికారులతో నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శరత్ సమావేశం నిర్వహించారు ముందుగా నర్సాపూర్ రాయిలాపూర్ చెరువు,శివం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలన చేశారు భారీ వర్షాలు వరదలు పట్ల ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి శరత్ అధికారులు ఆదేశించారు. వర్షాలు వరదలు, రైతులకు ఎరువులు క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచడం సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో అధిక శాతం వర్షాలు కురుస్తున్నాయని జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి కాలువలు ,వంతెనలు పొంగి ప్రవహిస్తాయని ప్రజలను అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పురాతన ఇండ్లు పడిపోయే ప్రమాదం ఉందని, అటువంటి ఇండ్లలో నివసించే ప్రజలను ముందే గుర్తించి వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించుటకు చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాలను , ఇండ్లను గుర్తించాలి. పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి. అత్యవసర సమయంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి ఆస్తి నష్టం ప్రాణ నష్టం పంట నష్టం ఏమైనా జరిగితే ప్రభుత్వానికి నివేదిక తయారు చేయాలి, జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని ఎలాంటి కొరత లేదు .జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. రైతు ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియా కొనుగోలు చేసి పెట్టుకోకుండా అవసరాన్ని బట్టి తీసుకునే విధంగా చూడాలని దీనివలన యూరియా కొరత అనేది ఏర్పడదని వివరించారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మండల ప్రత్యేక అధికారులు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని లక్ష్యాలకు అనుగుణంగా నిబద్ధతతో పని చేయాలన్నారు.ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన దీటుగా ఎదుర్కొనేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు ముమ్మరం చెయ్యాలి అని అన్నారుఅలాగే పోలీస్, రెవిన్యూ,వ్యవసాయ, సమన్వయంతో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు సమృద్ధిగా ఎరువులు పురుగు మందులు అందే విధంగా చూడాలన్నారు. ప్రకృతి విపత్తుల వలన ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి శరత్ అధికారులకు పలు సూచన చేశారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటాము అని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొత్తగా 9964 రేషన్ కార్డుల మంజూరు

- 45 వేల కుటుంబాలకు మేలు
- 34 వేల కుటుంబాలకు మార్పులు చేర్పులు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

**మనోహరాబాద్, జులై 26 (సిరిన్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్డుల మంజురు ద్వారా జిల్లా వ్యాప్తంగా 45 వేల కుటుంబాలకు లబ్ది చేకూరిందని అలాగే 34 వేల కుటుంబాల కు మార్పులు, చేర్పులు చేయడం జరిగిందన్నారు. శనివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ రైతువేదికలో ఏర్పాటుచేసిన రేషన్ కార్డుల పంపిణీలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఉమ్మడి మండలాల సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి తో కలిసి కలెక్టర్ లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం సరఫరా చేయడం వల్ల చాలామంది లబ్ధిదారులు బియ్యం అమ్ముకునేవారని తెలిపారు. పక్కదారి పడుతున్న దొడ్డు బియ్యాన్ని పలుమార్లు పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ గుర్తు చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిస్థాయిలో గమనించిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేసి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తే పూర్తిస్థాయిలో సద్వినియోగం జరుగుతుందని ఆలోచనతో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పంపిణీ వల్ల వంద శాతం లబ్ధిదారులు సన్న బియ్యంనే తింటున్నారని తెలిపారు. దీనివల్ల మార్కెట్లో సన్న బియ్యం రేటు తగ్గిపోయిందని గుర్తు చేశారు. ప్రజా పాలన, గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి కొత్త రేషన్ కార్డులను అర్హులైన వారందరికీ మంజూరు చేస్తామన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు, పేరు చేర్పులు, మార్పులపై మంజూరు వంటి అంశాలు నిరంతర పక్రియని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మనోహరాబాద్ మండలంలో 272 రేషన్ కార్డులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.

### ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, యువతకు, రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు. ఉచిత బస్సు



ప్రయాణం వల్ల జిల్లాలో 272 కోట్లు ఆర్టీసీకి లాభం చేకూరిందన్నారు. గతంలో ఉచిత ప్రయాణం లేకపోవడం వల్ల మహిళలు ముఖ్య పట్టణాలలో ఉన్న పెద్ద ఆసుపత్రులకు వచ్చేవారు కాదని గ్రామాలలోనే ఉన్న చిన్న చిన్న ఆసుపత్రులకు పరిమితమయ్యే వారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల పెద్ద ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకుంటూ మెరుగైన వైద్యాన్ని అందిపుచ్చుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. రూ 200 కోట్లతో పైవేట్ దీటుగా రామాయంపేట పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఈ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చూడుతుందనీ ఈ ఏర్పాటు వల్ల విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తారన్నారు. జిల్లావ్యాప్తంగా రైతులకు రూ 600 కోట్లు రుణమాఫీ జరిగిందని, రూ 220 కోట్ల తో 2 లక్షల 62 వేల మంది రైతులకు రైతు భరోసా జరిగిందన్నారు. అలాగే 100 కోట్లతో మహిళా సంఘాలకు రుణాలు అందించామని కలెక్టర్ తెలిపారు. రూ 500 కు గ్యాస్ సరఫరాతో రూ 13 కోట్లు మహిళల ఖాతాలో సబ్సిడీ వచ్చిందన్నారు. ఉచిత కరెంటు వల్ల 1 లక్ష 28 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ నిత్యానంద్, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు, నాయకులు పురం రవికుమార్ ముదిరాజ్, ర్యాకల కృష్ణ గౌడ్, బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సమస్యలు
# పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట కలెక్టరేట్, జూలై 26 (సిరి న్యూస్) :** జిల్లాలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఆయా గ్రామాల్లో స్వీకరించిన అప్లికేషన్ లను యుద్ధ ప్రాతిపాకన పరిష్కారం చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డీవోలు, తాసిల్దారులు భూభారతి స్పెషల్ అధికారులతో, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కొరకు, శాశ్వత పరిష్కారం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం తీసుకొచ్చిందని, భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలో విజయవంతంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.



# సిగాచి ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలు

- వాజ్యం వేసిన సైంటిస్టు కలపాల బాబూరావు
- యాజమాన్యాన్ని అరెస్టు చేసి మృతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్




**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 26(సిరిన్యూస్):** పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి ఫ్యాక్టరీలో భారీ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని కోరుతూ రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. పేలుడులో మరణించిన 54 మంది కార్మికుల కుటుంబాలకు, గాయపడిన 28 మంది కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి, కంపెనీ యాజమాన్యం వెల్లడించిన విధంగా పూర్తి పరిహారాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. విచారణ వేగవంతం చేసి, నిందితులను అరెస్టు చేయాలని, ఈ దుర్ఘటనపై నమోదైన ఎఫ్ఐఆర్ 184/2025 కేసు విచారణను భానూర్ పోలీస్ స్టేషన్ నుండి నిష్పక్షపాత పోలీసు అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) బదిలీ చేయాలని, నేర పూరిత నిర్లక్ష్యానికి కారణమైన సిగాచి ఇండస్ట్రీస్ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత స్థాయి కమిటీ నివేదిక వెంటనే విడుదల చేయాలని కోరారు. సిగాచి కంపెనీ పేలుడు ఘటనలో పత్రికా ప్రటకన ప్రకారం 143 మంది కార్మికులు ఉన్నారని పేర్కొన్నప్పటికీ, వాస్తవానికి 163 మంది కార్మికులు ఫ్యాక్టరీలో ఉన్నారని, సెక్యూరిటీ గేట్ వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు దీనిని ధృవీకరిస్తాయని పిల్ లో పేర్కొన్నారు. గల్లంతైన 8 మంది కార్మికులకు సంబంధించి, వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ, వారిని మరణించినవారిగానే ప్రకటించి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వారికి రూ. 15 లక్షల మధ్యంతర పరిహారం చెల్లించినట్లు కంపెనీ తెలిపింది. అయితే, మరణించిన ఇతర కార్మికుల కుటుంబాలకు రూ.లక్ష, గాయపడిన వారికి రూ.50 వేలు తాత్కాలిక పరిహారం ప్రకటించినప్పటికీ, పూర్తి పరిహారం అందలేదని పేర్కొన్నారు. ఈ దుర్ఘటన కెమికల్ రియాక్టర్ పేలుడు కాదని, మైక్రోక్రిస్టలైన్ సెల్యులోస్ (ఎంసీసీ) తయారీ ప్రక్రియలో ఉపయోగించే స్ప్రే డ్రైయర్‌లో దుమ్ము పేలుడు వల్లే జరిగిందని నివేదికలు చెబుతున్నాయని, సిగాచి ఇండస్ట్రీస్ వారి మెటీరియల్ సేఫ్టీ డేటా షీట్ పేలుడు ప్రమాదం లేదు అని తప్పుగా పేర్కొందని, ఇది అంతర్జాతీయ ప్రమాణాలకు విరుద్ధమని పిల్ లో స్పష్టం చేశారు. పిటిషనర్ కలపాల బాబు రావు పర్యావరణ న్యాయం కోసం సుదీర్ఘకాలంగా కృషి చేస్తున్నారు. వందకు పైగా ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఈఐఏ) నివేదికలను విశ్లేషించి, వాటిలోని లోపాలను, ప్లాజియరిజాన్ని బహిర్గతం చేశారు. "సైంటిస్ట్స్ ఫర్ పీపుల్" అనే సమూహాన్ని స్థాపించి, పారిశ్రామిక ప్రమాదాలపై నిపుణుల విశ్లేషణను, ప్రభావిత వర్గాలకు మద్దతును అందిస్తున్నారు. 2024 ఆగస్టులో సంగారెడ్డి జిల్లాలోని ఎస్‌బీ ఆర్గానిక్స్ లిమిటెడ్ లో జరిగిన రియాక్టర్ పేలుడుకు సంబంధించిన నిపుణుల కమిటీలో కూడా ఆయన సభ్యుడు. ఈ పిల్ పూర్తిగా ప్రజా ప్రయోజనాలకు సంబంధించినదని, గతంలో జరిగిన ఎస్‌బీ ఆర్గానిక్స్ (సంగారెడ్డి), ఎసెంటియా అడ్వాన్స్‌డ్ సైన్సెస్ (అనకాపల్లి) వంటి ప్రమాదాలలో పరిహారం చెల్లింపు తీరును పిల్ లో ఉదహరించారు. అనకాపల్లి ఘటనలో పరిహారం చెక్కులను వెంటనే పంపిణీ చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, సిగాచి కేసులో జాప్యాన్ని ప్రశ్నించారు.

# సిగాచి పరిశ్రమ ఆస్తులు జప్తు చేయాలి

- బాధిత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి
- కార్మికుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేస్తే పోరాటాలు తీవ్రతరం చేస్తాం
- డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ముందు సిఐటియు ధర్నా
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, పి.పాండు రంగారెడ్డి




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్):** సిగాచి పరిశ్రమ ఆస్తులు జప్తు చేసి బాధ్యత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, ఒకే విడతలో కోటి రూపాయలు నష్టపరిహారం కార్మిక కుటుంబాలకు చెల్లించాలని పరిశ్రమల ప్రమాదాలు అరికట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, పి, పాండురంగారెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రామచంద్రపురం లోని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల ప్రాణాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు యాజమాన్యాలకు లెక్కలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సిగాచి పరిశ్రమ ఘోర ప్రమాదం జరిగి 25 రోజులు దాటిన బాధిత కుటుంబాలను గురించి పట్టించుకునే నాధుడు లేదని అన్నారు. కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో 54 మంది మృతి చెందినారనని వారి కుటుంబాలు అనాధాలుగా మారే పరిస్థితి వచ్చిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు క్షతగాత్రులకు 10 లక్షలు నష్టపరిహారం అందిస్తామని ప్రకటించారు కానీ ఇప్పటికీ బాధితుల రోదనలు అలానే మిగిలిపోయాయని అన్నారు. ఆచూకీ దొరకని ఎనిమిది కుటుంబాలకు 15 లక్షల చొప్పున ఇచ్చి వాళ్ళకి ఇల్లుకు పంపారు మూడు నెలల తర్వాత మిగతా 85 లక్షల పరిహారం ఇస్తామని అధికారులు యాజమాన్యం ప్రకటించింది. డెడ్ బాడీ లు దొరికిన 46 కార్మిక బాధిత కుటుంబాల్లో 15 మంది కుటుంబాలకే ఒక్కొక్కరికి 10 లక్షలు చెల్లించారని మిగతా పరిహారం ఇస్తారో లేదో ఆందోళనతో బాధితులు ఉన్నారని అన్నారు. సిగాచి యాజమాన్యం ఆస్తులు జప్తు చేసి బాధిత కుటుంబాలందరికి ఒకే విడతలో మిగతా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 54 మంది కార్మికుల ప్రాణాలు పోయి అనేకమంది కార్మికులు గాయాల బారిన పడ్డారు అయినా సిగాచి యాజమాన్యం మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. యాజమాన్యాల తొత్తుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు అమలవుతున్నాయని అన్నారు. కార్మికుల భద్రత సంక్షేమం పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై కార్మికుల ఐక్యంగా పోరాడాలని అన్నారు. పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలని పరిశ్రమలు తనిఖీలు చేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కార్మికుల భద్రత సేఫ్టీ పట్ల నిర్లక్ష్యం చేస్తే పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్తిబాబు, వీరారావు, మధుకర్ రెడ్డి, రామకృష్ణ, గంగాధర్, నర్సింలు వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# వర్షం నీటికి అడ్డుకట్ట

- శుభ్రం అయిన స్కూల్ గ్రౌండ్
- సిరి కథనానికి స్పందించిన అధికారులు

**పటాన్ చెరు, జూలై 26, (సిరి న్యూస్):** పటాన్ చెరు మండల పరిధిలో ని చిట్కుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు ఎంపీపిఎస్ పాఠశాల లో చినుకు పడితే చిత్తడే అనే వార్త కు శనివారం అధికారులు స్పందించారు. వార్త వచ్చిన రోజునే అధికారులు స్పందించి వరద నీరు రాకుండా అడ్డు కట్ట వేశారు. స్కూల్ ఆవరణలో ఉన్న చెత్త డబ్బా ను సైతం వారు క్లీన్ చేశారు. మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ సిబ్బంది స్కూల్ కు చేరుకొని శనివారం వర్షం కురుస్తున్న లెక్క చేయక స్కూల్ మొత్తం శుభ్రం చేశారు. చిట్కుల్ గ్రామం హై స్కూల్ కథనాలపై స్పందించిన ఎంఈఓ, మున్సిపల్ అధికారులకు సమస్య ను వివరించారు. వారు వెంటనే ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ వార్డు కార్యాలయం సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. వార్త పై స్పందించిన అధికారుల కు వై ఎస్ ఆర్ సి పి నాయకులు డప్పు రాజు ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు.


చినుకు పడితే చిత్తడే!

# ప్రభుత్వ విద్యార్థినిలకు ఉచిత సైకిళ్ల పంపిణీ

- ప్రధానమంత్రి సూచన మేరకు దాతల సహకారంతో పంపిణీ
- విద్యార్థినిలకు జీవితంలో మొట్టమొదటి ఆస్తి ఇదే
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 26 (సిరి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు దాతల సహకారంతో,ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, విద్యార్థినిలకు జీవితంలో తమ మొట్టమొదటి ఆస్తి ఇదేనని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పటుచేసిన కార్యక్రమంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 456 సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ హైమావతి,జిల్లా ఆదనపపు కలెక్టర్ గరీమ అగర్వాల్, డీఈఓ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో రామ్మూర్తిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిల్ల పంపిణీ కార్యక్రమం చేపట్టానని, ఇప్పటివరకు సిరిసిల్ల, కరీంనగర్,హుజురాబాద్ లో సైకిల్ పంపిణీ చేశానని, హుస్నాబాద్ లో పంపిణీ చేయడం నాలుగో కార్యక్రమం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నానని,ప్రధానమంత్రి సూచన మేరకు దాతల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది కలగకుండా ఈ సైకిల్లను అందిస్తున్నామని, ఇది విద్యార్థులకు వారి జీవితంలో మొదటి ఆస్తి అన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా నడవాలని విద్యార్థులకు సూచించారు. నర్సరీ నుండి ఆరవ తరగతి చదివే విద్యార్థుల కోసం మోడీ కిట్ పేరుతో నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్, లంచ్ బాక్స్, వాటర్ బాటిల్స్ తో కూడిన కిట్ ను అందించేం కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. ప్రైవేట్ బడులకు మించి ప్రభుత్వ బడులలో క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించాలని కోరారు.







# మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాజిరెడ్డి

**వెల్దుర్తి జులై 26 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ రాయరావు సరస్వతి మెమోరియల్, జూనియర్ కళాశాలలో శనివారం నాడు మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ లను ఘనంగా ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.. ఈ ప్లాంట్‌ను తన స్వంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై రాజిరెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేను కూడా మాసాయిపేట్ మండల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చదువుకున్నాను అని అందుకని నిరుపేదలకు ఉన్న సమస్యల గురించి తెలిసినోడిని కాబట్టే నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ యొక్క మినీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేద్దామని, ఆలోచనతోనే ఈ చిన్న ప్రయత్నాన్ని మొదలు పెట్టానని , విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు తాగునీటి కష్టాలు ఉండవని మీ నుండి నేను ఆశించేది ఒక్కటేనని మంచి ఫలితాలను ఇచ్చి, సమాజంలో మీ తల్లిదండ్రులకు, గురువులకు, మంచి గుర్తింపు తేవాలని ఆశిస్తున్నాను అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నర్సింలు, మాట్లాడు తూ ఇప్పటి వరకు తాగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యామని అన్నారు. ఈ మినీ ఆర్వో ప్లాంట్ ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇచ్చింది. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఎంతో కీలకంగా మారనుంది" అని అన్నారు.

## విద్యార్థులు స్పందిస్తూ..

మీరు అడగకపోయినా మా కోసం మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వలన మాకు కళాశాలలో నీటి సమస్య పోయిందని మీరన్నట్టుగా మంచి ఫలితాలు మీకు అందిస్తామని విద్యార్థులు చెప్పడం జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, నర్సింలు కళాశాలకు సరైన రోడ్డు లేదని, అలాగే ఒక ప్రొజెక్టర్ అవసరం ఉందని, ముందర మిగిలి ఉన్న కాంపౌండ్ గేటు రెండు కూడా అవసరమని, రాజిరెడ్డిని కోరగా, ఇంచార్జ్ మంత్రి గారిని కలిసి ఇట్టి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, నాయకులు తలారి మల్లేష్, శేఖగౌడ్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కిష్టాగౌడ్, జెగ్గ శంకరయ్య, కళాశాల అధ్యపాక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

- నర్సాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట్ జులై 25 (సిరి న్యూస్):** పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ విద్య పట్ల ఆయన ఉన్న శ్రద్ధ సక్తులే నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన శివ్వంపేట జూనియర్ కళాశాలలో ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో రాణిస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధ ఆసక్తులతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు. కళాశాల నిర్వహణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడంతో పాటు మరుగుదొడ్లు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థినీలు రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా కళాశాల భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని రాజిరెడ్డి పేర్కొనగా, అలాగే విద్యార్థినీలకు తన సొంత నిధుల నుండి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా మరుగుదొడ్లు నిర్మాణం చేస్తానని నవీన్ గుప్తా హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆవుల రాజారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా, వెంకటరామిరెడ్డి, లక్ష్మీకాంతం, మాధవరెడ్డి, కమలా పూల్ సింగ్, వేణు గోపాల్ రెడ్డి, వారాల గణేష్, సుధీర్ రెడ్డి, దావూద్, పుట్ట మహేందర్,షబ్బీర్ కళాశాల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



**హత్నూర, జూలై 26, (సిరి న్యూస్)** హత్నూర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కు త్రాగునీటి సమస్య తీర్చాలన్న ఉద్దేశంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో కొనుగోలు చేసి అందజేశారు. శనివారం హత్నూర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందజేసిన ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు తాగునీటి సమస్య కోసం ఇబ్బంది పడుతున్నదాన్ని తన దృష్టికి వచ్చినందుకు , విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమని , భవిష్యత్తు కోసం ఇది తన సామాజిక బాధ్యత అని విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యం కూడా అవసరమని, నిరుపేద విద్యార్థులకు తన వంతు సహాయం చేసి అండగా ఉంటానని, మూడు సంవత్సరాల లోపు నిరుద్యోగులకు 15 వేల ఉద్యోగాలు ఇప్పిస్తానని అన్నారు. కళాశాల ఉపాధ్యాయులు ఆవుల రాజిరెడ్డి నీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు కర్రే కృష్ణ, సత్యం, దుర్గారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోన్యాల వెంకటేశం, కిష్టయ్య, ఎం ఏ హకీం, యూత్ కాంగ్రెస్ రియాజ్ అలీ, అరిగే సాయి, మారుతీ రావు, మణిదీప్, సందీప్, అజీజ్ , కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి





- తహసీల్దార్లు, ఆర్డీవోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్
- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్):** భూభారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులు ఆర్డీవోలు, తహసిల్దార్ లు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దార్లతో కలెక్టర్ శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. ఫైనల్ అయిన దరఖాస్తులను అప్లోడ్ డిస్పాచ్ చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 15 వరకు అందరు తహసిల్దారులు వారి పరిధిలోని దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తహసిల్దార్ లు పరిశీలించి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపు వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి 100% నోటీసులు ఇవ్వాలి అన్నారు. తమ పరిధిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి విచారణ జరిపి ఆన్లైన్ అప్డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి. ఆర్డీవోలు రామిరెడ్డి, రవీందర్ రెడ్డి, తాసిల్దార్లు పాల్గొన్నారు.

# ఎరువుల, ధరల పట్టికలను పెట్టాలి

- ఎరువుల దుకాణం తనిఖీ
- ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి శరత్




**హత్నూర, జూలై 26 (సిరి న్యూస్) :** కల్తీ (నకిలీ) విత్తనాలు, ఎరువులు అమ్మితే చర్యలు తప్పవని కఠినమైన చర్యలు ఉంటాయని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ శరత్ అన్నారు. సంగారెడ్డిలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి తిరిగి మెదక్ వెళ్తూ మధ్య మార్గంలో శనివారం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో చంద్రయ్య ఫర్టిలైజర్ షాప్ ను ఆకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా విత్తనాల , ఎరువుల నిలువల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్ లో మండలంలోని రైతులం దరికీ కావాల్సిన అన్నిరకాల పంటలకు నా ణ్యమైన విత్తనాలు, ఎరువులు సరిపడ నిలువలు అందుబాటులో ఉంచాలని, ఎరువులను విత్తనాలను అధిక ధరలకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మ కూడదని సూచించారు. ఎం ఆర్ పి ధరలకే అమ్మాలని, డీలర్లు తమ షాపు వద్ద నిలువల ఉన్న ఎరువుల, ధరల పట్టికల ను, ఏర్పాటు చేసుకోవాలని, తప్పని సరిగా రసీదు ఇవ్వాలని అన్నారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, జోగిపేట ఏడిఏ రమాదేవి, ఎంఏఓ శ్రీనివాసరావు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు బహిరంగ సవాల్




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్) :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత మూడు రోజులుగా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను బహిరంగ చర్చకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ తెలంగాణలో 56శాతం బిసి బీసీలు ఉన్నా, కేవలం ముగ్గురికే మంత్రి పదవులు ఇవ్వడం ఎంతవరకు న్యాయసంగతమో పీసీసీ నేతలు సమాధానం ఇవ్వాలని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ 250 మంది ముఖ్యమంత్రులను నియమించగా, అందులో కేవలం 43 మంది మాత్రమే ఓబీసీలు 17 శాతం, బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులలో 21 మంది ఓబీసీలు 31 శాతం ను నియమించిందన్నారు. మోడీ మంత్రివర్గంలో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారు. మన్మోహన్ సింగ్ క్యాబినెట్లో కేవలం ఇద్దరు ఓబీసీలు మాత్రమే మంత్రులుగా ఉన్నారు. ఎండిఏ కూటమిలో ఉన్న 20 మంది సీఎంలలో ఐదుగురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనారిటీలు ఉన్నారు. రాష్ట్రపతిగా దళితులు, గిరిజనులను నియమించిన ఘనత బీజేపీదే అని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన రెండు కేంద్ర మంత్రివర్గ స్థానాల్లో ఓబీసీకి ఒకటి కేటాయించిన ఘనత బీజేపీదే అని ఎంపీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిజమైన నిబద్ధత ఉంటే, రాష్ట్ర మంత్రివర్గాన్ని పునరాయోజన చేయాలి. బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి అని స్పష్టం చేశారు. నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీల కోసం ఏం చేసిందో నేను గణాంకాలతో చెబుతాను. అదే విధంగా, బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో వారు చెప్పాలి. ఎక్కడైనా, ఎప్పుడు అయినా చర్చకు సిద్ధమున్నాను, అని ఎంపీ పేర్కొన్నారు.

## పదిలో అద్భుత ఫలితాలు సాధించిన
# విద్యార్థులకు కలెక్టర్ చే సన్మానం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్) :** పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం సాధించి, ఐఐఐటి, బాసర, మహబూబ్ నగర్ లలో అత్యధిక సీట్లు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం లో నిలిచి సంగారెడ్డి జిల్లా ప్రత్యేకత చాటుకుంది. శనివారం కలెక్టరేట్ కార్యాలయం, సంగారెడ్డి నందు గౌరవ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానించి వారికి వ్యక్తిత్వ వికాసంకు సంబంధించిన తొమ్మిది పుస్తకాల సెట్ ను ఇవ్వడం జరిగింది. విద్యార్థులు అందరూ భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారి తల్లిదండ్రులకు, వారు చదువుకున్న పాఠశాలకు పేరు తేవాలని, సంగారెడ్డి జిల్లాను విద్యారంగంలో ముందు ఉంచాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పైర్ నామినేషన్ సంబంధించిన కరపత్రాన్ని కూడా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, సిఎంఓ వెంకటేశం, ఏఎంఓ బాలయ్య, డిఎస్ఓ పి.సిద్ధారెడ్డి, మండల విద్యాధికారి జోగప్ప, ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, యాదవ రెడ్డి, సోమశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చెర్లగోపులారంలో రైన్ డే సెలెబ్రేషన్స్

- పిల్లలో వాతావరణ అవగాహన పెంచే వినూత్న కార్యక్రమం



**కొండాపూర్, 26 జులై (సిరి న్యూస్) :** కొండాపూర్ మండల పరిధిలోని చెర్లగోపులారం ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో రైన్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడీ పిల్లలతో కలసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్,అంగన్వాడీ టీచర్ అనసూయ వేసవి తడిపే వర్షంలో గొడుగులు పట్టించి వాతావరణ మార్పులపై అవగాహనా కల్పించారు.వర్షాల కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాతావరణం మార్పులను గుర్తించే విధానాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా సూచనలు ఇచ్చారు. చిన్నారులు రంగురంగుల గొడుగులతో పాల్గొని కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు.ఈ సెలెబ్రేషన్స్ ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహనా పెంపోదించేందుకు, రక్షణ చర్యల పట్ల స్పష్టత కలిగించేందుకు ఉపాధ్యాయాలు తీసుకున్న ఈ ప్రయత్నం అభినందనీయం.

# ఖిద్మత్ బ్యాంక్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్) :** పేద మధ్య తరగతి వారికి వడ్డీ లేకుండా లక్ష వరకు రుణాలు అందిస్తూ వారికి అండగా ఖిద్మత్ బ్యాంక్ నిలుస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలో ఖిద్మద్ బ్యాంక్ ఖాదరులతో ఖిద్మత్ బ్యాంక్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖిద్మత్ బ్యాక్ అందిస్తున్న సేవలపై సమావేశంలో చర్చించి వివరించారు. ఖిద్మత్ బ్యాంక్ అభివృద్ధి చెంది ఇతర బ్యాంకులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఖిద్మత్ బ్యాంక్ వ్యవస్థాపకులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- జిల్లాలో వాగులు వంకలవల్లే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ
- భారీ వర్షాల కారణంగా చెరువుల కుంటలు నిండి కట్టలు తెగే అవకాశం ఉన్న
- ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయాలి
- జిల్లా అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష
- ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ.శరత్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్):** భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ .శరత్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తోకలిసి జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గతంలో జిల్లా అంతట ఒకే విధమైన వర్షపాతం నమోదయ్యాదని, కానీ వాతావరణ సమతుల్యత కారణంగా ప్రస్తుతం ఒకే చోట భారీ వర్షాలు పడుతూ, మరోచోట కనీస వర్ష పాతం కూడా నమోదు కావడం లేదని భారీ వర్షాల కారణంగా తక్కువ సమయంలోనే వాగులు వంకలకు భారీ వరద వచ్చే అవకాశం ఉందన్నారు.అలాంటి సమయాలలో అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టడానికి అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్, కమాండ్ కంట్రోల్ రూమ్ లతో అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో మడ్ హౌస్‌లు (చెక్క, గోడ మట్టితో నిర్మించిన నివాసాలు) ప్రమాదకర స్థితికి చేరుకుంటాయి, అలాంటి వాటిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో చెరువులు కుంటలు నిండి ఎక్కడైనా తూముల వద్ద కట్టల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటే అధికారులు ముందుగానే గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో ఫిల్ చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో నారింజవాగు, మొగుడంపల్లి వాగు, సంగారెడ్డి ఐఐటి సమీపంలోని నక్క వాగు ,నారాయణఖేడ్ ప్రాంతంలో నల్లవాగు ప్రాంతాలలో,సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్నగర్ చెరువు పై భాగంలోని వరద కాలువలు ఇండ్లలోకి చేరే ప్రాంతాలను పరిశీలించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని, శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని, సరిపడా మెడిసిన్ ముందుగా సిద్ధం చేసుకోవాలని ఏఎన్ఎం ఆశ వర్కర్లను ఏర్పాటుచేసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల పంపిణీ, మూడు నెలల బియ్యం పంపిణీ వివరాలను సమీక్షించారు. వసతి గృహాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. వసతి గృహాల వంట మనుషులకు అవగాహన శిక్షణ ఇవ్వాలని సూచించారు. యూరియా ఫెర్టిలైజర్ షాపులు అంగన్వాడి కేంద్రాలు వసతి గృహాలు పాఠశాలలను ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. నాణ్యత గల బియ్యం వసతి గృహాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ ,పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి టీంలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఎరువుల దుకాణాలలో పరిశ్రమలలో తనిఖీలు చేస్తూ యూరియా పక్కదారి పట్టకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, డీఈవో వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని నాగ నిర్మల, గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

- యూరియా కొరత పై అపోహలు వద్దు
- జిల్లా ప్రత్యేక అధికారి శరత్

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 26 (సిరి న్యూస్) :** జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వాన కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా ప్రత్యేక అధికారి,గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ తెలిపారు. శనివారం గజ్వేల్ సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్లతో వానాకాలంలో తీసుకునే చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్, అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి, ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వాన కాలం దృష్ట్యా సేనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఒకే గ్రామంలో ఎక్కువ మందికి జ్వరాలు వస్తే, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, నాలుగువేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతు ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియాను స్టాక్ పెట్టుకోకుండా, అవసరాన్ని బట్టి అందివాలన్నారు. జిల్లా కలెక్టర్ ఒక్కరే 50 రెసిడెన్షియల్ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించారని, సంబంధిత అధికారులు కూడా పలు పాఠశాలలను సందర్శించాలని, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళను ఎప్పటికప్పుడు పరిశీలించి, కలిసికట్టుగా పనిచేసి, అధికార యంత్రాంగంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా కృషి చేయాలన్నారు.




# వరద వచ్చే ప్రాంతాలను గుర్తించాలి

- 24/7 సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలి
- ఇండ్లలోకి నీరు వస్తే వెంటనే సమాచారం అందించాలి
- సంగారెడ్డి మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
- మత్స్యకారులు చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- మహబూబ్ సాగర్ చెరువును పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువును జిల్లా కలెక్టర్ ప్రావిణ్య శనివారం ఆకస్మికంగా సందర్శించారు. భారీ వర్షాల కారణంగా చెరువు నిండుకుంటున్న చెరువును కలెక్టర్ పరిశీలించారు. చెరువు తూమును, అలుగును కలెక్టర్ పరిశీలించారు. చెరువు నిండితే వరద వచ్చే ప్రాంతాలను గుర్తించి 24 గంటల పాటు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.చెరువు పై భాగంలో ఎక్కడైనా ఇండ్లలోకి నీరు వస్తే వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు కూడా ముందు జాగ్రత్త సూచనలు చేయాలని అధికారులకు సూచించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ను, నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి ప్రతిరోజు చెరువు నీటిమట్టాన్ని పరిశీలించి రిపోర్టు సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. ముంపుకు గురయ్య ప్రాంతాలలో ఉన్న ఇండ్లలో ఉన్న ప్రజలను ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తాత్కాలిక వసతి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ డిఈ బాల గణేష్ , సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ జయరామ్, పట్టణ సీఐ, తదితరులు పాల్గొన్నారు.





# విద్యా పర్యవేక్షణ బలోపేతానికి చొరవ తీసుకోవాలి

- **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మనోహరాబాద్, జులై 26 (సిరి న్యూస్) :** విద్యా పర్యవేక్షణను బలోపేతం చేయడానికి, విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడానికి సంబంధిత ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో ఉన్న పలు రికార్డులను పరిశీలించి పాఠశాల నిర్వహణ తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనాలను, వంట గదులను పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని , వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ప్రాథమిక, ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సూచనలు సలహాలు అందించాలన్నారు. పని సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ వెంట తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన

# ప్రత్యేక అధికారులు

- **ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శరత్**



**శివ్వంపేట, జులై 25 (సిరి న్యూస్) :** కేంద్రమైన శివంపేటలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఉమ్మడి మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ శరత్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను, వైద్యాధికారి, సిబ్బంది హాజరు రిజిస్టార్లను, దవఖాన రికార్డులను పరిశీలించారు. దవాఖానకు రోజువారీగా పేషెంట్లు ఎంతమంది వస్తున్నారనీ స్థానిక వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, మందుల నిల్వ గదిని తనిఖీ చేసి కాలం చెల్లిన మందులపై అక్కడ ఉండటంపై స్థానిక వైద్యాధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆకస్మిక సందర్శనలో మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్ వో సృజన, తాసిల్దార్ కమలాద్రి , ఆర్ఐ కిషన్ స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.



# కొడకంచి సత్య గౌడ్ జ్ఞాపకార్థం మహా అన్నదానం

**శివంపేట్ జులై 26( సిరి న్యూస్) :** శ్రావణమాసం పురస్కరించుకొని శివంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొడకంచి సత్యా గౌడ్ గారి కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ రవీందర్ గౌడ్ నరసింహ గౌడ్ శ్రావణమాసం ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.ఈ రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచన చాలా తక్కువ మందికి ఉంటుంది.కానీ శ్రీనివాస్ గౌడ్ బ్రదర్స్ కలిసి అన్నదానం చేయడం చాలా సంతోషించదగిన విషయం . వీరిని ఆంజనేయస్వామి భక్తులుఅభినందిస్తూ వీరికి ఎల్లప్పుడూ సహకార ఆంజనేయ స్వామి ఆశీర్వాదం ఉంటుందని ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మఅన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి దత్తు పంతులు, రామకృష్ణ నారం రావు ,శివప్రసాద్ గౌడ్ , సాయి మణికంఠ గౌడ్, ప్రదీప్ గౌడ్, సహకార ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కురిసిన వర్షాలు..మురిసిన రైతన్న

- **ఊరట కలిగిస్తున్న వర్షాలు**
- **మరో రెండు రోజులు మోస్తారు వర్షాలు**



**చేగుంట జూలై 26 (సిరి న్యూస్) :** మండలంలో వర్షాలు పడడంతో గ్రామాల్లో ఉన్న రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివెలిసింది, చేగుంట మండలంలో ఋతుపవనాలు ఆలస్యంగా వచ్చిన, ఇటీవల గత నాలుగు రోజుల నుండి వర్షాలు పడడంతో రైతులకు ఎంతో ఉపశమనం కలిగించాయి, వర్షాలతో జోరందుకున్న వరి నాట్లు నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి, రెండు నెలలుగా కరుణించని, వరుణుడు ఒకసారి గా కుండపోత వర్షం పడింది, పలు గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల్లో నిబగ్నమయ్యారు, రైతుల పొలాల్లో నాటు వేసే సమయానికి వర్షాలు రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. చేగుంట మండలంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు, అయితే ఇటీవల నాలుగు రోజుల నుంచి కురిసిన వర్షాలతో ఎంతో కొంత కష్టాలు తీరాయని రైతులు అంటున్నారు. వర్షాలు పడడంతో వ్యవసాయంలో బోర్ల వద్ద నీళ్లు ఎక్కువ రావడం జరుగుతుందని, వర్షాలు సమయానికి రావడంతో రైతులు తమ పొలాల్లో వరి నాట్లు వేయడం, ఇతర వ్యవసాయ పనులు చేసుకోవడం ప్రారంభించారు. మండలంలో కొంతమంది రైతులు తమ పొలాల్లో వర్షాలు పడవని ఉద్దేశంతో పత్తి మొక్కజొన్న పంటలు వేశారు, వర్షాలు లేక పంటలు ఎండిపోయేలా ఉండగా వర్షం రావడంతో ఆ రైతుల ముఖాల్లో కూడా ఆనందం కనిపించింది. గ్రామాల్లో వర్షాలు ఎక్కువ రావడంతో రైతుల తమ పొలాల్లో ఉత్సాహంగా పనిచేస్తున్నారు, వర్షాలు మరింత జోరుగా కురిస్తే వ్యవసాయం మరింత మెరుగ్గా ఉంటుందని, చెరువులో నీళ్లు వస్తాయని, రైతులు భావిస్తున్నారు.

# ముప్పిరెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్న కాంగ్రెస్ నాయకుడు



**మనోహరాబాద్, జులై 26 (సిరి న్యూస్) :** మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సింగి శేఖర్ రెడ్డి దత్తత తీసుకున్నారు. శనివారం గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ నరాల ప్రభావతి పెంటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొని పై విధంగా ప్రకటించారు. గ్రామానికి అత్యంత అవసరమైన వైకుంఠ రతం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో వీధి దీపాలను, పలు సిసి రోడ్లను, సీసీ కెమెరాలను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డిని తాజా మాజీ సర్పంచ్ తో పాటు గ్రామ పెద్దలు ఎలక్షన్ రెడ్డి, నర్సింలు, సత్యనారాయణ, రాంరెడ్డి లు సన్మానించారు.

## ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ

- **పేదలకు అండగా నేనున్న అంటున్న చేగుంట మాజీ ఎంపీపీ శ్రీనివాస్**



**చేగుంట జూలై 26 (సిరి న్యూస్) :** చేగుంట మండల పట్టణానికి చెందిన రెడ్డిసింగ్ భార్య మున్నీబాయ్, మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం,, 2000/- రూపాయల ఆర్థిక సాయం అందచేశారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పట్టణం లో ఉన్న ప్రజలకు ఎవరికీ,ఏ ఆపద, వచ్చిన, తనను కలవాలి అని వారికి ఎప్పుడు తన ఇంటీ తలుపులు తెరిచి ఉంటాహి అని అన్నారు, ఈ కార్యక్రమంలో బాలచంద్రం,బచ్చుల కృష్ణ,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

- మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ



**పెద్దశంకరంపేట జులై 26 ( సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో టిెకటి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ పర్యటించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ...ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పాటించాల్సిన పలు సూచిస్తూ.వివిధ పంటలతో పాటు మురుగునీటి నిల్వని అరికట్టడం పురుగుమందుల పిచికారి వంటి వ్యవసాయ పనులపై క్రింది సూచనలు చేశారు..వరి ఆరుతడి పంటలు అయినటువంటి పత్తి మొక్కజొన్న కంది వేరే ఇతర పంటలలో ప్రస్తుతం పై పాటుగా వేసుకునే నత్రజని కానీ డిఏపి కానీ ఇతర ఎరువులను నిలుపుదల చేసి వర్షాలు తగ్గిన తర్వాత వేసుకోవాలని సూచించారు. అలాగే వరి..ఆరుతడి పంటలలో భారీ వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న పంట పొలాల్లో తక్షణమే మురుగునీటి కాలువలు ఏర్పాటు చేసుకొని పూర్తిగా నీటిని తీసివేయాలి.. వర్షం తగ్గిన తర్వాత ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19.19.19 లేదా 13.0.45 ఒక ఎకరానికి 200 లీటర్ల నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.. కంది పంటలో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంటుంది కాబట్టి రెండు గ్రాముల మెటల్ ఆక్సిల్ మందును లీటరు నీటికి కలుపుకొని నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.. పతి పంటలో నేల ద్వారా వ్యాప్తి చెందే తెగులను నివారించుటకు మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి కలుపుకొని నేల బాగా తడిచేలా వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని అన్నారు.. రైతులందరూ పైన సూచించినటువంటి జాగ్రత్తలను పాటించి తమ యొక్క పంటలను రక్షించుకోవాలని తెలిపారు..

## రెండవసారి మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా

# కల్లూరి హనుమంతరావు



**శివ్వంపేట, మెదక్ టౌన్ జులై 25 ( సిరి న్యూస్) :** తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శివంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు ఎన్నికయ్యారు.గత ఐదారు సంవత్సరాలుగా హనుమంతరావు మున్నూరు కాపు సంఘం యొక్క అభివృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అందులో భాగంగానే గ్రామీణ స్థాయిలో కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన ప్రత్యేక దృష్టిసారించి వారి సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి కృషి చేశారు. అంతేకాకుండా నిరుపేదలకు పుస్తే మట్టేలు పంపిణీ చేయడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. హనుమంతరావు సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు, సంఘం గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు కల్లూరి హనుమంతరావును, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం వేములవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కేహెచ్ ఆర్ కు నియామక పత్రం అందజేసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంకే సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాష్ట్ర సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, కమిటీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులందరికీ హనుమంతరావు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశ రక్షణలో యువత ముందుండాలి




**రామాయంపేట జూలై 26 (సిరి న్యూస్) :** దేశ రక్షణలో యువత ముందుండాలని రామాయంపేట ఎస్సై బాలరాజు సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం యువకులు, ఆర్మీలో చేరాలని తెలిపారు. దేశ రక్షణ కోసం విరోచితంగా పోరాడి పాకిస్థాన్ కు ముచ్చమటలు పట్టించిన యుద్ధ వీరులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పోరాటంలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించాలన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలన్నారు. దేశం కోసం ఎంతోమంది యువకులు సైన్యంలో చేరి దేశ సేవ కోసం పాటుపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో షానిషా ఫౌండేషన్ చైర్మన్ శివ, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ యాదగిరి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు భాస్కర్, సత్యం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీడీపీవో ఉద్యోగం సాధించిన మాసాయిపేట అలేఖ్య



**రామాయంపేట జూలై 26 (సిరి న్యూస్) :** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన మాసాయిపేట అలేఖ్య సిడిపిఓ ఉద్యోగం సంపాదించడం జరిగింది. ఈ మేరకు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట సిడిపిఓగా ప్రభుత్వం నియమిస్తూ మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక ప త్రం అందుకోవడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన అలేఖ్య సిడిపిఓ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబీకులతో పాటు గ్రామస్తులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచి ఉద్యోగ సంపాదించి గ్రామానికి పేరు తెచ్చిన అలేఖ్యను గ్రామస్తులు అందరూ అభినందించారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్.ఐ మధుకర్ రెడ్డి



**శివంపేట జూలై 26 (సిరి న్యూస్) :** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శివంపేట మండల ప్రజలు చెరువులు కుంటల వద్దకు ఎవ్వరూ కూడా వెళ్ళొద్దని అన్నారు. శివంపేట మండల ప్రజలకు సూచనలుఅత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. వాహన దారులు అతి వేగంగా వాహనాలను నడపరాదు, స్కీడ్ అయ్యి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున అతి వేగంగా వాహనాలను నడపరాదు. ప్రమాద కారణాల దృష్ట్యా ఉదృతంగా ప్రవహిస్తున్న కాలువలు, నదులు, చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.

**రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్త వహించాలి.**

విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.

నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు.

వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ఎలక్ట్రిక్ వైర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని అన్నారు.అత్యవసర సమయంలో డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# విద్యార్థులు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి



**పెద్దశంకరంపేట జూలై 26 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట కేంద్రంలో ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు, విద్యార్థినులకు డ్రగ్స్. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు విద్యార్థులు చదువులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి. హెడ్ కానిస్టేబుల్ సురేందర్. ఏఆర్పిసి ప్రభాకర్. హెచ్ జి ఇష్క్ ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసులు. పాల్గొన్నారు

# వసతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



- విద్యార్థులను ఇతర పనులకు వాడుకోరాదు
- జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 26 (సిరి న్యూస్):** సంక్షేమ శాఖల వసతి గృహాల్లోని విద్యార్థులకు డైట్ ప్రకారం చపాతీ, పూరి, భోజనం సక్రమంగా అందించాలని, విద్యార్థులను ఇతర పనులకు ఉపయోగించరాదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో బిసి, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు, వార్డెన్లతో డైట్ ప్లాన్ పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వసతి గ్రహాల్లోని ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ప్రభుత్వం నిర్ధారించిన విధంగా చపాతీ, పూరి, భోజనాన్ని అందించాలని. ఎక్కడ కూడా విద్యార్థులను వంట పనులకు వాడకూడని, వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నందున వసతి గృహాల్లో అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. రైస్ బ్యాగ్ లను నేలపై కాకుండా స్టాండ్ ఏర్పాటు చేసి స్టోరేజ్ చేయాలని సూచించారు. రైస్ బాగా లేకపోతే సంబంధిత తహసీల్దార్ లకు తెలిపి వెంటనే మార్చాలని, స్టోర్ రూమ్ లను పరిశుభ్రంగా ఉంచాలని, ఎగ్జస్ట్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ మెనూ ప్రకారం స్టాక్ రిజిస్టర్లను వార్డెన్లు నిర్వహించాలని ఆదేశించారు. పాడై పోయిన బియ్యం, కూరగాయలతో భోజనం తయారు .. యకూడదని, విద్యార్థులు భోజనానికి ముందు హాండ్ వాష్ కొరకు ఏర్పాట్లు చేయాలని, వంట తయారు చేసేప్పుడు, వడ్డించే వారు కచ్చితంగా హ్యాండ్ గ్లోజ్, మాస్క్ లను ధరించాలని, ప్రతి రోజు వాష్ రూమ్ లను శుభ్రం చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు హాస్టల్ లలో తరచు తనిఖీలు నిర్వహించాలని, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టళ్లలో మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే వెంటనే చేయించాలని, మేజర్ రిపేర్ల వివరాల నివేదికను అందించాలని తెలిపారు.

# వార్డు అధికారులు వార్డుల్లో పర్యటించాలి

- మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**సిద్దిపేట రూరల్, జూలై 26 (సిరి న్యూస్):** వర్షాలు కురుస్తున్న తరుణంలో వార్డు అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సంబంధిత వార్డుల్లో పర్యటించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ఐదవ వార్డులోని నాయకం నగర్ లో వర్షపు నీరు నిలిచిపోయి కాలనీ ప్రజలకు సమస్య తలెత్తుతుందని కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ నుండి సమాచారం రావడంతో, వెంటనే అధికారులతో వెళ్లి పరిశీలించడం జరిగింది. మోకాళ్ళ లోతులో ఉన్నటువంటి వర్షపు నీటిలో నడుస్తూ నీరు నిలిచిపోవడానికి గల కారణాన్ని పరిశీలించారు. వర్షపు నీరు ప్రవహించడానికి మూసుకుపోయిన దారులను వెంటనే జెసిబి సహాయంతో మట్టిని తొలగించారు. కాలువలోకి ఇట్టి నీటి ప్రవాహాన్ని అనుసంధానం చేసి, నిలిచిపోయిన నీటి ప్రవాహపు సమస్యను తొలగింపజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణ ప్రజల కొరకై మాన్సూన్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి మాన్సూన్ టీం 24 గంటలు ఆన్ డ్యూటీ లో ఉంటారని, కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే 9505507248 కంట్రోల్ రూమ్ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలపాలని, తద్వారా మీ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామన్నారు.

# కేతకి అన్నదాన సత్రానికి వస్తువులు విరాళం



**ఝరాసంగం జులై 26 (సిరి న్యూస్):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయ అన్నదాన సత్రానికి మారుతి ఎన్ కోరే బీదర్ వాస్తవ్యులు గ్యాస్ పొయ్యి, స్టీల్ గిన్నెలు, 50 కేజీల వండే పాత్రలను విరాళంగా అందజేశారు. వారికి కేతకి ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్, మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రుద్రప్ప పాటిల్, పాలక మండలి సభ్యులు కె.మల్లయ్య స్వామి శాలువతో సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా సిలారపు రాజనర్సింహ వర్ధంతి



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 26 (సిరి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, బడుగు, బలహీన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం శాసన సభ్యులుగా, చట్టసభలలో సుదీర్ఘ పోరాటం చేసిన దార్శనికులు సిలారపు రాజనర్సింహ వర్ధంతి సందర్భంగా వారి తనయుడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని వారి నివాసంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజనర్సింహ అందించిన సేవభావాన్ని, రాజకీయ విలువలను, ఆశయాలను, అందోల్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం చేసిన కృషిని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్మరించుకున్నారు. అందోల్ నియోజకవర్గం నుండి 1967, 1972, 1978 శాసన సభ్యులు గా హ్యాట్రిక్ సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కి సుదీర్ఘ కాలం పాటు సేవలను అందించి చిరస్థాయిగా నిలిచారని మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు.

# ఉపరాష్ట్రపతి పదవికి ఆర్. కృష్ణయ్య అర్హుడు

- బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్



**సిద్దిపేట రూరల్, జూలై 26 (సిరి న్యూస్):** మచ్చలేని మనిషి ఆర్.కృష్ణయ్య ఉపరాష్ట్రపతి పదవికి ముమ్మాటికి అర్హుడని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్ అన్నారు. బీసీల కోసం యాభై ఏళ్లుగా అనేక ఉద్యమాలు చేసిన రాజ్య సభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ను అభ్యర్థిగా ప్రకటించాలని, పార్టీలకు అతీతంగా ఆర్.కృష్ణయ్య ను ఉపరాష్ట్రపతి గా ఎన్నుకుంటే బీసీలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, తెలంగాణకు తగిన గుర్తింపు వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ విషయమై చొరవ తీసుకోవాలని కోరారు.

# పట్టణ వాసికి డాక్టరేట్ పట్టా

**సిద్దిపేట టౌన్, జూలై 26 (సిరి న్యూస్):** పట్టణంలోని గణేష్ నగర్ కు చెందిన కొండ అశోక్ కుమార్ కు శనివారం ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా లభించింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అశోక్ విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ ప్రశాంత్ సింగం సూపర్వైజర్ ఆధ్వర్యంలో బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధన చేశారు. అతను మొలిక్యులర్ క్లోనింగ్, ఇన్సిలికో క్యారెక్టరైజేషన్ అండ్ ఎక్స్ప్రెషన్



అనాలసిస్ ఆఫ్ స్నాక్1 ఎన్కోడింగ్ జీన ఆఫ్ జియా మేస్ ఫర్ డ్రాట్ స్ట్రెస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ కొండ అశోక్ కుమార్ కు డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. కాగా డాక్టరేట్ పొందిన అశోక్ ను హెచవోడీ ప్రొఫెసర్ సురేఖ రాణి, డాక్టర్ సుమలత, డాక్టర్ విజయ్, బయోటెక్నాలజీ సిబ్బంది, సహోద్యోగులు, మిత్రులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్




- శాంతి భద్రతల పరిరక్షణలో సైనికుల పాత్ర మరువలేనిది
- జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య
- సైనికుల త్యాగాల వల్లే మనం ప్రశాంతంగా ఉన్నాం
- పరితోష్ పంకజ్, ఎస్పి, సంగారెడ్డి జిల్లా

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్) :** మన దేశంలో శాంతి భద్రతల పరిరక్షణలో సైనికుల పాత్ర మరువలేనిదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా విశ్రాంత సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లు హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ,ఎస్పీ పరితోష్ పంకజ్ లు జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు దేశభక్తిని పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంత దోహదం చేస్తాయన్నారు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో మన సైనికులుతమ ప్రాణాలను పణంగా పెట్టి పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా ప్రతి ఏటా జూలై 26 వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ జరుపుతున్నట్లు తెలిపారు. దేశ భద్రత విషయంలో మన దేశ సైనికులు ఎక్కడ రాజీ పడకుండా ఎన్నో త్యాగాలు చేసి దేశ పరిరక్షణలో భాగస్వాములు అవుతున్నారన్నారు. అలాంటి మహనీయుల గూర్చి భవిష్యత్తు తరాలకు తెలియజేప్పాడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఎన్ సిసి, ఎన్ ఎస్ ఎస్ లాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ సరిహద్దుల్లో సైనికులు చేస్తున్న త్యాగాల ఫలితంగానే మనం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. దేశ సేవ కోసం సైనికులు చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని సైనికుల త్యాగాలను గుర్తు చేసుకోవడం కోసం విజయ్ దివస్ను నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. సైనికులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశ భద్రత కోసం పాటుపడాలని దేశభక్తిని విద్యార్థి దశ నుంచి పెంపొందించుకోవాలని సూచించారు. విశ్వంత్ సైనిక సంక్షేమ సంఘం నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# పుల్కల్, పోచారం గ్రామచెరువు కట్టలను సందర్శించిన జిల్లా ఎస్పీ

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించొద్దు
- అత్యవసర సమయంలో డైల్ 100, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్) :** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పుల్కల్ మండలం లోని పుల్కల్, పోచారం గ్రామాలలో చెరువు కట్టలు ప్రమాద అంచున ఉన్నట్టు సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. గారు పుల్కల్, పోచారం గ్రామ చెరువులను ప్రత్యేకంగా సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎస్పీ గారు. వరద ప్రవాహం పెరిగి, ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంభందిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పురాతన ఇండ్లలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాల్సిందిగా సూచించారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ విసిటింగ్ నందు ఎస్పీ వెంబడి సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై విశ్వజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా పటాన్ చెరు ఐటీఐ



- టాటా సంస్థ ఆధ్వర్యంలో పటాన్ చెరు ఐటీఐలో నూతన కోర్సులు
- అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా ప్రభుత్వ ఐటిఐలు
- ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు, క్యాంపస్ ప్లేస్మెంట్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జూలై 26 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలను టాటా సంస్థ సహకారంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతుందని, ఆధునిక పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించడంతోపాటు ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు ఐటిఐ ప్రాంగణంలో నూతన కోర్సులకు సంబంధించిన బ్రోచర్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటిఐ ఆవరణలో టాటా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిఐ తో పాటు ఏటీసీ లో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద పరిశ్రమిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఆయా పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో ఐటిఐ తో పాటు ఏటీసీ సెంటర్లు శిక్షణ కేంద్రాలకు ఉపయోగపడతాయని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటిఐ, ఏటీసీ సెంటర్లలో శిక్షణ అందించడం ద్వారా వారిని నిపుణులైన ఉద్యోగులుగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని తెలిపారు. టాటా సంస్థ తమ సామాజిక బాధ్యతలో భాగంగా 42 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10 వేల అడుగుల విస్తీర్ణంలో ఆధునిక యంత్ర సామాగ్రితో శిక్షణ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల పాటు టాటా సంస్థ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆరు కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారని తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవి) రిపేరింగ్, అడ్వాన్స్ సిఎంసి మిషన్, ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ రోబోటిక్, ఆర్టిసియన్ యూజ్డ్ అడ్వాన్స్ టూల్స్ కోర్స్, బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ కోర్స్, హార్డ్ వేర్ ఉత్పత్తుల రంగంలో ఉండే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరమ్మతులు అంశాల్లో కోర్సులు ప్రవేశపెట్టారని తెలిపారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఈ కోర్సులు చేయడానికి అర్హులని తెలిపారు. ప్రతి సంవత్సరం పైన పేర్కొన 6 కోర్సుల్లో 240 మంది విద్యార్థులు చదువుకోవచ్చని తెలిపారు. ఐటిఐ తో పాటు ఇప్పటికే పటాన్చెరు పటంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవితకు బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక నుండి ప్రతి సంవత్సరం టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు0 ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐటిఐ ప్రాంగణంలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని, అతి త్వరలో ప్రతి సమస్యను పరిష్కరించి రాష్ట్రంలోని ఆదర్శ ఐటిఐగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, టీజీఐఐసి జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ వీర మల్లేష్, పరమేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

# గతుకుల రోడ్లపై అవస్థల ప్రయాణం

- రోజు గతుకుల రోడ్డు పైనే నరకం చూస్తున్న ప్రజలు
- దౌల్తాబాద్ రోడ్డు పై ప్రయాణం అంటేనే హడల్
- రోడ్డుపై నే వర్షం లోనే నిరసన తెలిపిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి




**పటాన్ చెరు, జూలై 26, (సిరి న్యూస్) :** పటాన్ చెరు నుండి దౌల్తాబాద్ వెళ్లే రహదారి గుంతలు పడి దారుణం గా మారింది. గత రెండు మూడేళ్ల కాలంగా ఈ రహదారి ని ఎవ్వరు పట్టించు కున్న పాపన పోలేదు. ఈ దారి వెంబడి జిన్నారం, నర్సాపూర్, మెదక్ లకు ప్రయాణం చేస్తుంటారు. ఈ ఆర్ అండ్ బి రహదారి దుస్థితి ని చూసి శుక్రవారం సంగారెడ్డి జిల్లా బిజెపి వర్షం లోనే నిరసన కార్యక్రమం చేపట్టింది. ఒక చోట కార్యకర్తలతో కలసి వరి నాట్లు కూడా వేశారు. భారతీయ జనతా పార్టీ పటాన్ చెరు నియోజకవర్గం, పటాన్ చెరు మండల అధ్యక్షులు కావలి వీరేశం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పటాన్ చెరు నుండి ఇంద్రేశం మీదుగా చిన్న కంజర్ల, పెద్దకంజర్ల, శివానగర్ మీదుగా దౌల్తాబాద్, జిన్నారం వెళ్లే ప్రధాన రహదారి గత ఆరేడు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఆ రోడ్డును వెంటనే వేయాలని నిరసన తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి సమక్షంలోఈ నిరసన కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా నాయకులు అల్లం రాజిరెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, మండల, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కూతురు రవీందర్, మండల ఉపాధ్యక్షులు ధనుంజయ, గౌడ్ నాగరాజు, మల్లేశం యాదవ్, యువ మోర్చా అధ్యక్షులు బాలకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు గణపతి రాజు, సంజీవ్ కుమార్, మండల నాయకులు వేణుగోపాల్ నవీన్ కుమార్, మండల కార్యదర్శి సురేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ విష్ణువర్ధన్, రాకేష్, కే. మల్లేశం నాగేష్, శక్తి కేంద్ర ఇన్చార్జులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు నాగరాజు, విష్ణువర్ధన్, రవీందర్, శివానగర్ గ్రామస్తులు, జిన్నారం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగుల కట్ట మందిర వార్షికోత్సవం



**సదాశివపేట. జులై 26 ((సిరి న్యూస్) :** మాధవానంద సరస్వతీ స్వామి ఆశీస్సులతో మస్రుప్ప శాలివాహన శకం విశ్వాస నామ సంవత్సర శ్రావణ శుద్ధ విదియ శనివారం నాడు శ్రీ శేష రాజా నాగ మూడవ వార్షికోత్సవం బ్రహ్మశ్రీ మాడుగుల సర్వోత్తమ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఉదయం విగ్నేశ్వర పూజ పుణ్యహవాచనము అభిషేకం తీర్థ ప్రసాదములు అన్నదాన కార్యక్రమము మాజీ కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్యరావు ఆధ్వర్యంలో భక్తులందరికీ మహా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ. 5వేలకు పెంచాలి

- ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ 300 నుండి 5000 లకు పెంచాలని,ఎలాంటి షరతులు లేకుండా ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకం వికలాంగులందరికి వర్తింపచేయాలని కేంద్ర ప్రభుత్వం పై తెలంగాణ రాష్ట్ర ఎంపీ లకు ఒత్తిడి చేయాలని ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యం బస్వరాజు, కార్యదర్శి కొనింటి నర్సిములు అన్నారు. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులు ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం 16 శాతం మంది జనాభా ఉన్నారని అంచనా.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వైకల్య పెన్షన్ పథకం అమలు చేస్తుంది. 2012 సంవత్సరం నుండి రూ. 300 మాత్రమే చెల్లిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ద్వారా గుర్తించబడిన వికలాంగుల జనాభాలో 3.84శాతం మందికి మాత్రమే ఈ పథకం కవర్ చేస్తుంది. దీనిని పరిగణనలోకి తీసుకుని, సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఒక నివేదికలో "పేదలు అవసరమైన వికలాంగులు వారి ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడానికి తగిన మొత్తంలో పెన్షన్ పొందేలా కాలానుగుణ సవరణకు నిబంధనతో పెన్షన్ మొత్తాన్ని సహేతుకమైన మొత్తానికి పెంచాలని సిఫార్సు చేసింది. రాష్ట్రా ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికి నిధుల కొరత అనేక రాష్ట్రాల్లో అడ్డంకిగా మారుతుంది. అటువంటి పరిస్థితిలో, బహుళ స్థాయిల అణచివేతను ఎదుర్కొంటున్న వికలాంగుల పెన్షన్ కోసం బడ్జెట్ పెంచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక భావిస్తుంది. క్రింది అంశాలను వికలాంగుల తరుపున పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఎంపీ లకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# అల్విన్ కాలనీలో నూతన కమిటీ ఏర్పాటు

- కార్యవర్గాన్ని సన్మానించిన మాదిరి పృథ్వీరాజ్



**పటాన్ చెరు, జూలై 26 (సిరి న్యూస్) :** జిహెచ్ఎంసి పరిధిలోని ఆల్విన్ కాలనీలో నూతనంగా ఏర్పడిన కాలనీ కార్యవర్గాన్ని ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి పృథ్వి రాజ్ అభినందించారు. శుక్రవారం రాత్రి ఆల్విన్ కాలనీలో ఉన్న వెంకటేశ్వర స్వామి మందిరంలో ప్రత్యేక పూజలు చేయించి, కార్యవర్గానికి దేవుడు అన్ని విధాలుగా బలం చేకూర్చాలని అన్నారు. ఈ సందర్భంగా దేవుడికి ప్రత్యేక ప్రార్థనలు చేసి నూతనంగా ఎన్నికైనటువంటి కార్యవర్గాన్ని శాలువాల తో సన్మానించారు. అలాగే అధ్యక్షులుగా ఎన్నికైన సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సెక్రెటరీ లక్ష్మారెడ్డి, కోశాధికారి ఆంజనేయులుకి, సభ్యులు హైమావతి, అనిత, సుందరి, సులోచన, పెంటయ్య, శంకరయ్య, నాగభూషణంకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడూ కమిటీ కి తాను అండగా ఉంటానని తెలిపారు.

# రాయికోడ్ చౌరస్తా - రాఘవపూర్ రోడ్డు మూసివేత





**రాయికోడ్, జూలై 26 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కుస్నూర్ గ్రామంలో ఉన్న వాగు కొన్నిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతున్నందున శనివారం వాగును సందర్శించి రాయికోడ్ చౌరస్తా నుండి రాఘవపూర్ కు వెళ్లే రోడ్డును మూసివేస్తున్నట్టు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు, దింతో రాకపోకలు నిలిచిపోనున్నాయి, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని సూచించారు, వరద ఉధృతి పూర్తిగా తగ్గిన తర్వాత మళ్ళీ రాకపోకలు ప్రారంభం అవుతాయని అలాగే ఎవ్వరు కూడా వాగులను దాటడానికి ప్రయత్నించొద్దని,పశువులను వాగులు వద్దకు మేపడనికి తీసుకెళ్లొద్దు,పాడుబడిన ఇళ్లలో ఎవ్వరు ఉండొద్దు అని,విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు తలెత్తితే రాయికోడ్ పోలీస్ స్టేషన్ నెంబర్-8712661852,గాని 100 కు గాని కాల్ చేసి తెలపాలని గ్రామప్రజలకు సూచించారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# పాశికంటి మల్లేశం సేవలు మరువలేనివి




- పేటలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభ.
- పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం

**సదాశివపేట. జులై 26 (సిరి న్యూస్) :** పద్మశాలి సదాశివపేట సేవ సంఘం ఆధ్వర్యంలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. సదాశివపేట పద్మశాలి పట్టణ అధ్యక్షులు విశ్వనాథం సభ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మునిపల్లె విశ్వనాథం మాట్లాడుతూ పాసి కట్టి మల్లేశం పద్మశాలి సంఘానికి అనేక సేవలు అందించారు. ఆయన ఆధ్వర్యంలో భవన నిర్మాణం కూడా జరిగింది. పద్మశాలిలు అన్ని రంగాలలో ముందుండాలని పోరాడే వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అధ్యక్షులు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షులు గండమల్లి రాజు, మునిపల్లి రామకృష్ణ, హరికృష్ణ, చిలవరి వెంకటేశం, సుప్పాల శ్రీనివాస్, విజయ్ కుమార్, సంజు కుమార్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన బీజేపీ నాయకులు



**గుమ్మడిదల రూరల్ జూలై 26 (సిరి న్యూస్) :** ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీకాంత్ రెడ్డి కి ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు గుమ్మడిదల మండల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన లక్ష్మీకాంత్ రెడ్డికి ఘనంగా శాలువతో సన్మానించిన జిల్లా కౌన్సిల్ సభ్యుడు పలుగు గోవర్ధన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతల యాదగిరి ముదిరాజ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజిరెడ్డి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎలాంటి శాంతి భద్రతల విషయంలో విఫలం కాకుండా చూడాలని అన్నారు అందుకు గాను మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల అందరి సహకారం ఉంటుందని తెలిపారు

# చెత్తడబ్బాలో శిశువు మృతదేహం

**జహీరాబాద్, జులై 26 (సిరి న్యూస్) :** ఏరియా ఆసుపత్రిలోని క్యాంటీన్ ముందు చెత్తడబ్బాలో శిశువు మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. రెండు రోజుల క్రితం పుట్టిన మగ శిశువును శుక్రవారం రాత్రి ఇద్దరు మహిళలు చెత్త డబ్బాలో పడేసిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. శిశువు చనిపోయిన తర్వాత పడేశారా లేక బ్రతికుండగానే వదిలించుకున్నారా అనే కోణంలో జహీరాబాద్ పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# నారింజ నీటిని వృథాగా పోనివ్వద్దు

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్, జులై 26 (సిరి న్యూస్) :** వర్షాకాలం వచ్చింది మొదటి వర్షానికే నారింజ పూర్తిగా నిండిపోయింది నీరంతా కర్ణాటకకు వెళ్లిపోతున్నాది అంటే వచ్చే వర్షాకాలం నీరంతా కూడా వృధాగా కర్ణాటకకు పోతుంద ని ఎస్సీ కార్పొరేష న్ మాజీ చైర్మన్ నరోత్తం అన్నారు. ఈ బ్యారేజ్ కు 3000 ఎకరాల ఆయకట్టు స్థిరికరించ బడియున్నది కానీ ఉపయోగంలోకి ఎప్పుడు రాలేద ని, గతంలో కాలువలు మరమ్మతుల కొరకు నిధులొచ్చాయని అన్నారు. టెండర్ అయిందన్నారు పనులు ప్రారంభిస్తామన్నారు కానీ ఇక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది దానికున్న గేట్లను చూస్తే భయం అనిపిస్తున్నది ఈ వచ్చిన నీటి ప్రవాహానికి ఆతర్వాత గేట్లపై నుండి నీళ్ళు బోర్లీ పోవడం వల్ల గేట్లు నిరుపయోగం అయ్యాయి ఒక బ్యారేజ్ లో ఎక్కువ నీరు అనేది గేట్ల కింద నుండి పోవాలి కానీ ఇక్కడ పైనుండి పోతున్నాయి గేట్లన్ని పాడైపోయాయి. ఆ గేట్ల మందం కూడా తగ్గినట్లు అనిపిస్తున్నది. ఎప్పుడైనా ఏమైనా కావచ్చు దీనిపైన అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల మరమ్మతులు చేయకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడింది. బ్యారేజీ పైన ఉన్న దారి రెండు రాష్ట్రాలను కలిపే దారి ఆధారి కూడా చాలా చిన్నగా అయింది. ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. ఈ ప్రాజెక్టు వలన చుట్టు ప్రక్కల సుమారు 14 గ్రామాలలో భూగర్భ నీటి మట్టం పెరిగే అవకాశాలున్నాయి. నారింజ ఇక్కడి ప్రాంతంలోనే ఒక పెద్ద ప్రాజెక్టు నారింజలో చుట్టు ప్రక్కల గల పారిశ్రామిక కలుషిత కర్మాగారల ముఖ్యంగా అల్లనా కాలుష్య జలాలను ఇందులో కలుపుతున్నారు. అధికారులకు ఎంత విన్నవించినా కూడా ఎలాంటి చర్యలు కనబడుత లేవు అధికారులు తెలుసుకోవాల న్నారు. తాము ప్రజల కొరకు పనిచేయాలి అని కానీ ఈ కలుషిత కర్మాగారాల లంచాల కొరకు కాదన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు మేల్కొని వృధాగా పోతున్న నీటిని, బ్యారేజ్ గేట్లను మరమ్మతులు చేసి కలుషిత నీటిని నీటిని నారింజలో కలవనివ్వకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు,శికారి గోపాల్,శ్రీనివాస్ రెడ్డి,చెంగల్ జైపాల్,శికారి శ్రీనివాస్, యం.జైపాల్,విరేశం,తదితరులు ఉన్నారు





# చోరీకి గురవుతున్న బోర్ కేబుల్స్

**ఝరాసంగం,జులై 24 (సిరి న్యూస్):** వ్యవసాయ బోర్లకున్న విద్యుత్ కేబుల్ వైర్లు తరచుగా చోరీకి గురి కావడంతో రైతులు నష్టాన్ని చవిచూస్తున్నారు.గత కొన్ని నెలలుగా ఝరాసంగం మండలంలోని పలు గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా దొంగలు బోరు బావుల వద్ద కేబుల్ వైర్ ను కోసుకుపోతున్నారు.దీంతో వేలాది రూపాయల విలువైన కేబుల్ వైరు దొంగతనం జరగడంతో బోర్లు పనిచేయకుండా పోతున్నాయి.తిరిగి రైతులు ఎంతో ఖర్చు చేసి కొత్త వైరు కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.కాగా గుర్తుతెలియని దొంగలు రాత్రి వేళల్లో వ్యవసాయ బోరు బావుల వద్దకు వెళ్లి ఎవరు లేని సమయంలో ఇష్టం సారంగా విలువైన కేబుల్ ను కోసుకొని ఎత్తుకుపోతున్నారు.ఒక మాచ్నూర్ గ్రామంలోనే గత రెండు రోజుల వ్యవధిలో కవంపల్లి రాజు,జ్యోతి నర్సింలు,సంగారెడ్డి,అశోక్ పాటిల్,శేఖర్ పాటిల్ తదితర రైతుల వ్యవసాయ బోర్ల వద్ద కేబుల్ వైరును దొంగలు ఎత్తుకు పోయారు.అంతకుముందు కూడా పలువు రైతులకు చెందిన బోర్ కేబుల్ దొంగతనానికి గురైంది.అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఇలాంటి కేబుల్ దొంగతనాలు తరచుగా జరుగుతుండడంతో రైతులు హడలెత్తిపోతున్నారు.కాగా గతంలో ఇలాగే కేబుల్ వైరు దొంగతనాలు జరగడంతో రైతులు దొంగలను పట్టి పోలీసులకు అప్పగించారు. దీంతో కొన్ని నెలల పాటు దొంగతనాలు నిలిచిపోయాయి.తిరిగి కేబుల్ వైరు దొంగతనాలు తరచుగా జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా దొంగతనాలను అరికట్టేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని మండలంలోని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.